క్లుప్తంగా

శాంతి భద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

డోన్ టౌన్ : శాంతి భద్రతలకు భంగం వాటిల్లితే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. ఎన్నికల నిబంధనలు తప్పని సరిగా అందరూ పాటించాలన్నారు. ప్రచార సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. 13న ప్రతిఒక్కరూ స్వచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. సమావేశంలో సీఐ ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల అభివృద్ధి


బ్రోచర్లను విడుదల చేస్తున్న మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు

డోన్ టౌన్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే పేదల అభివృద్ధి సాధ్యం అని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో ముద్రించిన కర పత్రాలను గురువారం మంత్రి స్థానిక బుగ్గన స్వగృహంలో ఆయన ఆ సంఘం జిల్లా అధక్షులు కే.రాజు మాదిగ,ఉపాధ్యక్షుడు రాజా మాదిగతో కలసి విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మారుస్తాం అనేలా వ్యవహరిస్తున్న బీజేపీని ఓడించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి చైర్మన్ చంద్రన్న, న్యాయవాది కురిమెట్ల నారాయణ,వైసీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలతో నిరూపించాలి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హుసేనాపురం సర్పంచ్

ప్యాపిలి: హుసేనాపురం గ్రామంలో తాను అక్రమాలకు పాల్పడినట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్ ఆధారాలతో నిరూపించాలని హుసేనాపురం సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి సవాల్ చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డితో కలసి గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం హుసేనాపురం గ్రామానికి వచ్చిన నాగేశ్వరరావు తనపై చేసిన ఆరోపణలు సమంజసం కాదన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు నాగేశ్వరరావు యాదవ్ ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డాడో అందరికీ తెలుసన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులను స్వాహా చేసిన నాగేశ్వరరావు తనపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. వాటర్ షెడ్ పనుల్లో అక్రమాలకు పాల్పడి కోట్లకు పడగలెత్తిన చరిత్ర నాగేశ్వరరావుకే దక్కుతుందన్నారు. హుసేనాపురం గ్రామంలో తన సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీ నరసింహులు, ఉప సర్పంచ్ మద్దిలేటి, మల్లేశ్వర్ రెడ్డి, శివారెడ్డి, కోటేశ్వర రెడ్డి, జైపాల్, లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని శవం లభ్యం

డోన్ టౌన్ : పట్టణ సమీపంలోని కొండ ప్రాంతంలో (పాత,కొత్త బుగ్గల ప్రాంతం సమీపంలో) రంగస్వామి అనే వ్యక్తికి చెందిన పొలం వద్ద గుర్తు తెలియని వ్యక్తి (60)శవం లభ్యం అయినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. దుర్వాసన వస్తుండటంతో గురువారం పాదాచారులు గుర్తించి సమాచారం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలం వద్ద దుప్పటి, ఒక పురుగుల మందు సీసా ఉండటంతో ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చు అనే కోణంలో దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

నేడు స్విమ్మింగ్‌పై అవగాహన

డోన్ టౌన్ : స్విమ్మింగ్ (ఈత)సాధన చేసే బాల,బాలికల కోసం శుక్రవారం పట్టణంలోని నెహ్రూనగర్(డాక్టర్ రామసుబ్బయ్యతోట)లో ఉన్న పార్కులో అవగాహన కల్పిస్తున్నట్లు ఏపీ మాస్టర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు లక్ష్మీనారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6గంటల కు అవగాహన కార్యక్రమాలు ఉంటాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పిడుగు పాటుకు చెట్టు దగ్ధం

డోన్ టౌన్: పట్టణంలో గురువారం సాయంత్రం స్థానిక శ్రీరామచంద్ర మాలిక్ బాబా సంస్థాన్ ఆవరణంలోని కొబ్బరి చెట్టుపై పిడుగు పడటంతో దగ్ధమైంది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేక పోవడంతో ప్రాణాపాయం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. రెండు రోజులుగా ఒక మోస్తరు వర్షం కురువడంతో వడగాడ్పులు తగ్గి వాతావరణం చల్లబడింది.

మీరే నా బలం...మరోమారు
ఆశీర్వదించండి!

- ఎన్నికలప్పుడు ప్రత్యక్షమయ్యే 'కోట్ల'ను సాగనంపండి
- నలభైఏళ్ల రాజకీయ చరిత్ర అని చెప్పుకునే స్థానికేతరుడికి గుణపాఠం చెప్పాలి
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విన్నపం


ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల: ప్రజలే నా బలం.. మీ ఆశీర్వాదంతోనే సర్పంచ్ నుంచి ఆర్థిక మంత్రిని అయ్యా...అంకితభావంతో డోన్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామని బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. 2014, 2019 ఎన్నికల్లో మీ బిడ్డలా అండగా నిలిచారు... మీ సహకారంతో పట్టణాలతోపాటు మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి చేశా... రూపురేఖాలు మార్చేశాం... మరింతగా తీర్చిదిద్దేందుకు మరోసారి ఆశీర్వదించాలని బుగ్గన ప్రజలను కోరారు. మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లె, ఆర్ బుక్కాపురం గ్రామాల్లో గురువారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు పూల వర్షం కురిపిస్తూ స్వాగతించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి బుగ్గన ప్రసంగించారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య, విద్య, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని, ఆ దిశగా సకల సేవలు మీ ముంగిటకు తీసుకొచ్చామని గుర్తు చేశారు. గ్రామాల్లో సచివాలయాలను నెలకొల్పి సీఎం జగన్ ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారన్నారు. దశాబ్దాల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్నారు. రూ. 351 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా త్వరలో డోన్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటింటికీ తాగునీరు అందించనున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో రోడ్లే కాదు.. ఏకంగా ఆర్ బుక్కాపురం, కొత్తపల్లె గ్రామాల మీదుగా జాతీయ రహదారి నిర్మాణం చేపట్టినా టీడీపీ నాయకులకు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు ఎమ్మెల్యేగా తనతోపాటు ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని మరోమారు గెలిపించాలని ఈ సందర్భంగా మంత్రి బుగ్గన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి, స్టేట్ ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ డైరక్టర్లు ముర్తుజావలీ, ఖాజా హుసేన్, సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, ఎంపీటీసీ మునేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు వెంగళరెడ్డి, శివ రామిరెడ్డి, పుల్లారెడ్డి, బలరాముడు, ముద్దుస్వామి, రమణ, శ్రీరాములు, నాగరాజు, చిన్ననాయుడు, తిమ్మయ్య, ఎద్దులన్న పాల్గొన్నారు.

ఎన్నికలప్పుడే ప్రత్యక్షమయ్యే నాయకుడు 'కోట్ల'

టీడీపీ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే నాయకుడని ఆర్థిక మంత్రి బుగ్గన ఎద్దేవా చేశారు. డోన్ తమ అడ్డా అని చెప్పుకుంటున్న స్థానికేతరుడైన కోట్లను స్వగ్రామానికి సాగనంపాలని ప్రజలకు విన్నవించారు. నలభైఏళ్ల రాజకీయ చరిత్ర అని చెప్పుకునే కోట్ల వంశీకులు డోన్‌కు చేసిందేమీ లేదని, నియోజకర్గంలోని గ్రామాల విషయం అటుంచి... కనీసం మండల కేంద్రాలైనా ఆయనకు తెలుసా అని ప్రశ్నించారు. డోన్ పుణ్యమా అని ఉత్తమ పదవులు అనుభవించి కూడా కనీస అభివృద్ధి చేయలేకపోయిన 'కోట్ల' ఎన్నికల నేపథ్యంలో... మళ్లీ మా అడ్డా అంటూ మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఉత్తుత్తి హామీలు, ప్రగల్భాలు పలికే కోట్లకు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా బుగ్గన ప్రజలను కోరారు.

బుగ్గనకు ప్రజల బ్రహ్మారథం


మంత్రితో సెల్ఫీ దిగుతున్న మహిళలు

బేతంచెర్ల: బేతంచెర్ల పట్టణంలో గురువారం సాయంత్రం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మారథం పట్టారు. మండల కేంద్రం బేతంచెర్ల పట్టణంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలి వచ్చి ర్యాలీలో పాల్గొనడంతో పట్టణం జన సంద్రమైంది. బుగ్గనతో కరచాలం చేసేందుకు యువకులు, మహిళలు పోటీపడ్డారు. సెల్ఫీలుదిగి అభిమనాన్ని చాటుకున్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం


ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రంలో మహిళలతో మాట్లాడుతున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

డోన్ : మహిళల ఆర్థికాభివృద్ధే వైఎస్ర్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం జగన్ స్త్రీల స్వయం ఉపాధి కల్పనకు ప్రాముఖ్యతనిచ్చారని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక శేషారెడ్డి మహిళల ఎంబ్రాయిడరీ కుట్టు శిక్షణా కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించి అక్కడ మహిళలు ఉపాధి పొందుతున్న తీరును ప్రశంసించారు. కౌన్సిలర్లు మేకల విమల, ఆర్జ రమణ, మల్లికార్జునరెడ్డి, మిట్టా ఉమామహేశ్వరి, పాలుట్ల మీనాక్షిల ఆధ్వర్యంలో జరుగుతున్న కుట్టు, అల్లికలు జిల్లాకే ఆదర్శంగా ఉన్నాయన్నారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పనే ధ్యేయంగా మంత్రి బుగ్గన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, ఉపాధి కేంద్రాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కురుకుంద హరి, ఆర్‌ఈ రాజవర్దన్, దినేష్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, మల్యాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి బుగ్గన ప్రచారం

ప్యాపిలి: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శుక్రవారం ప్యాపిలి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జలదుర్గంలో మంత్రి రోడ్‌షో ఉంటుందని, సాయంత్రం ప్యాపిలి పట్టణంలో భారీ ర్యాలీతో పాటు కొత్త బస్టాండ్ ఎదురుగా బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి


మంత్రి బహిరంగ సభకు తరలివచ్చిన జనం


మంత్రి బుగ్గనను సత్కరిస్తున్న నాయకులు

వైఎస్సార్‌సీపీలో చేరిన వెంకటాపురం గ్రామస్తులు


మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వెంకటాపురం గ్రామస్తులు

డోన్ టౌన్ : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు గురువారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు మధుసూదనరెడ్డి, ధనుంజయరెడ్డి, రాఘవరెడ్డి, సర్పంచ్ భర్త బోయ రామకృష్ణ, కొట్టాల మనోహర్‌రెడ్డి, బోయ రామాంజి తదితరులు ఆధ్వర్యంలో బద్దల కిట్టు, గొల్ల బోడెన్న, చల్లా మద్దిలేటి, బోయ పెద్దయ్య, బోయ రాముడు, జింకల రామాంజనేయులు, రంగడు, బోయ అయ్యస్వామి, గుడిసె మద్దిలేటి, గుడిసె పెద్దయ్య, చాకలి సునీల్, బోయ బాలు, బోయ వెంకటేష్, బోయ సుంకన్న, మంగలి రామంజి తదితరులకు మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, సిగింల్ విండో మాజీ చైర్మన్ సోమేష్ యాదవ్, నాయకులు గట్టు సుంకన్న, ఆదినారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు


పార్టీలో చేరిన మహిళలతో కాటసాని జయమ్మ


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాటసాని ఓబులరెడ్డి

బనగానపల్లె: బనగానపల్లె పట్టణంలోని బీసీ కాలనీ, ఎన్జీవోస్ కాలనీలకు చెందిన పలువురు గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మహ్మద్ హబీబ్, ఖాతున్, షేక్‌బీబీ, షేక్ కరిష్మా, అమ్ములు, మున్ని, ఫైజున్, ఓబుళమ్మ, షబానా తదితరులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి జయమ్మ వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అదే కాలనీకి చెందిన టీడీపీ మైనార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే తనయుడు కాటసాని ఓబుల రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మహ్మద్ రసూల్‌ఖాన్, మహ్మద్ నాసిర్‌ఖాన్, బాలాజీ ఆచారి, మహేష్, సిరాజ్, భాస్కర్, సుబ్బరాయుడు, నాగేంద్ర, బాలకృష్ణ, శేఖర్, సురేష్, లారీ బాషాతో పాటు మొత్తం 15 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నాయి.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

వైఎసోసార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం గురువారం విస్తృతం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. సీఎం జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు.


డోన్ పట్టణంలోని పాతపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి


22వ వార్డులో ప్రచారం చేస్తున్న పోస్టు ప్రసాద్


ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ మహేశ్వరరెడ్డి

జోరుగా సాగిన ఎన్నికల ప్రచారం

వైఎస్సార్‌సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను అభ్యర్థిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరుతున్నారు.


ఇటిక్యాలలో ప్రచారం చేస్తున్న కాటసాని ప్రసాదరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు


పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని మేధాశ్రీ రెడ్డి


కునుకుంట్లలో కాటసాని తిరుపాల్‌రెడ్డి ప్రచారం


వసంతపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఆకుమల్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు గౌరిగారి కిరణ్ కుమార్ రెడ్డి

మభ్యపెట్టేందుకే సూపర్ సిక్స్...
బాబును నిలదీసి అడగండి


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని,చిత్రంలో ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, జెడ్పీచైర్మన్ పాపిరెడ్డి.


పెట్నికోటలో రోడ్‌షోకు హాజరైన జనవాహిని

- ఎమ్మెల్యే కాటసాని, ఎంపీ పోచా

కొలిమిగుండ్ల: ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్న చంద్రబాబు మేనిఫెస్టోలో ఏ ఒక్కటి అమలు చేయకుండా చేతులెత్తేసి, మళ్లీ ఎన్నికలు రావడంతో సూపర్ సిక్స్ పేరుతో మోసం చేసేందుకు వస్తున్న బాబును గతంలో ఇచ్చిన హామిలు ఎందుకు అమలు చేయలేక పోయావని ప్రజలు నిలదీయాలని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం కొలిమిగుండ్ల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ కాటసాని ప్రసాదరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, కాటసాని ఓబులరెడ్డితో కలిసి పెట్నికోట, కొలిమిగుండ్ల, యర్రగుడి గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షో కొలిమిగుండ్లకు చేరుకోగానే ఉరుములు, మెరుపులు, చిరుజల్లులు పడడంతో యువత కేరింతలు కొడుతూ ముందుకు సాగారు. పూలవర్షం కురిపిస్తు,పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి నీరాజనాలు పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు 38 వేల ఉద్యోగాలు ఇస్తే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏకంగా 2.30 లక్షల ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించాడన్నారు. 14 ఏళ్ల పాటు సీఎంగా పని చేసిన చంద్రబాబు ప్రజల కోసం ఏఒక్క పథకమైనా అమలు చేశావా అని ప్రశ్నించారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా ?

బనగానపల్లె నియోజవర్గంలో ఈ ఐదేళ్లలో ఎంత అభివృద్ధి జరిగింది..నీవు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఏమి అభివృద్ధి చేశావనే విషయంపై చర్చకు సిద్ధమా అని అని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దనరెడ్డికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సవాల్ విసిరారు. ప్రతి సందర్భంలో తాను సవాల్ విసురుతున్నా ముందుకు రావడం లేదు... ఎందుకంటే ఏమీ చేయలేదు కాబట్టే అని ఎద్దేవా చేశారు. ఇతర జిల్లాల నుంచి జనాలను పిలిపించి కండువాలు కప్పి కొలిమిగుండ్లలో షాక్ అంటూ మానసిక ఆనందం పొందుతున్నాడని ఎద్దేవా చేశారు. కొలిమిగుండ్ల మండలంలో ఎక్కడైనా ఒక్క ఓవర్‌హెడ్ ట్యాంక్ కట్టావా అని నిలదీశారు. నిరుపేదలకు 8వేల ఎకరాల భూపంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేయగా కోర్టుకు వెళ్లి అడ్డుకున్న దుర్మార్గుడు బీసీ అని మండి పడ్డారు. మే13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను,ఎంపీగా పోచాను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి పేరం సత్యనారాయణరెడ్డి సోదరులు,నాయకులు నందకిషోర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, కొండారెడ్డి, వెంకట్రామిరెడ్డి,మాజీ ఎంపీపీ రామాంజనేయులు, ఎంకే నాయుడు, మనోహర్‌రెడ్డి, రవిప్రకాష్‌గౌడ్, నాగేశ్వరరావు, యాపర్ల వెంకటేశ్వరరెడ్డి, సత్తిగారి రామిరెడ్డి, కంబయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా మళ్లీ ఎగుర వేస్తాం


కోవెలకుంట్లలో రోడ్‌షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి.


అభిమానుల కోలాహలం మధ్య కాటసాని ఓబులరెడ్డి

- సీఎం జగన్ వెంటే జనం
- రోడ్‌షోలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కోవెలకుంట్ల: మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉన్న ప్రజాబలంతో నవాబుల కోటగా పేరుగాంచిన బనగానపల్లె మరోమారు వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేయబోతున్నామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికీ మేలు చేసిన సీఎం జగన్ వెంటే జనం ఉన్నారని, మరోమారు వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గురువారం కోవెలకుంట్ల పట్టణంలో ఎమ్మెల్యే రోడ్‌షో నిర్వహించారు. ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి, కాటసాని తనయుడు కాటసాని ఓబులరెడ్డి, జెడ్పీటీసీ గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, గ్రామ సచివాలయాల నియోజకవర్గ కో ఆర్డినేటర్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, ఏపీ ఎన్‌జీఓల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ షాజహాన్, మండల కోఆప్షన్‌మెంబర్ దిల్‌కబాషా, సర్పంచ్ మెట్ల సరళ, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కరుణాకర్, మాజీ సర్పంచ్‌లు వాసగిరి సాయికృష్ణమూర్తి, వాసగిరి శోభారాణి, కర్రా తేజవర్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, డాక్టర్ రామేశ్వర రెడ్డి, వైఎస్సార్‌సీపీ న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ అక్బర్‌బాషా, సీనియర్‌నాయకులు అమడాల శంకరయ్య, సప్తగిరి నాగేశ్వరరెడ్డి తదితరులతో కలిసి ఎమ్మెల్యే స్థానిక పాండురంగస్వామి దేవాలయం వద్ద నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. సంతమార్కెట్, గాంధీసెంటర్, అంకాలమ్మ చౌరస్తా, జమ్మలమడుగు టర్నింగ్ మీదుగా గ్రామ పంచాయతీ సర్కిల్ వరకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానుల కోలాహలం మధ్య రోడ్‌షో కొనసాగింది.

ఇతర రాష్ట్రాలు సైతం ఏపీవైపు చూస్తున్నాయి...

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిపై ఇతర రాష్ట్రాలు ఏపీ వైపు చూస్తున్నాయని ఎమ్మెల్యే కాటసాని తెలిపారు. రోడ్‌షోలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే కాటసాని ప్రసంగించారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాల్లో ఏపీ తరహా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయా ప్రభుత్వాలపై ప్రజలు ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఆయా రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు, ఐఏఎస్ అధికారులు రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, నాడు- నేడు కార్యక్రమం ద్వారా జరిగిన అభివృద్ధిని అధ్యయనం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యువనాయకుడు కాటసాని ఓబులరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో సుభిక్ష పరిపాలన కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎల్వీ సుధాకర్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, బాలమద్దిలేటి, ఈర్నపాటి నాగేంద్ర, మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మాచిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీరాముల అబ్రహం, అమడాల భాస్కర్‌రెడ్డి, పోతం రాంమోహన్‌రెడ్డి, రాంశంకర్‌రెడ్డి, ఈర్నపాటి సుబ్బరాయుడు, రేవనూరు హరినాథరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, డీవీ శేషిరెడ్డి, ఏర్వ శేషిరెడ్డి, రామిరెడ్డి, మోహన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, ఎల్‌ఐసీ రామసుబ్బారెడ్డి, చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, ప్రసాదరెడ్డి, భీమునిపాడు అనిల్‌కుమార్‌రెడ్డి, వీరారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాగార్జున రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామసుబ్బారెడ్డి, దశరథరామిరెడ్డి, గజ్జెలరెడ్డి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓర్వలేకనే ఆరోపణలు


మాట్లాడుతున్న దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

అవుకు: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి మద్దతుగా నాతో పాటు నా భార్య ప్రచారం చేస్తుండంతో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి ఓర్వలేక తనపై అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నాడని వైఎస్సార్‌సీపీ అవుకు మండల నాయకుడు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మండిపడ్డారు. గురువారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7న అవుకు పట్టణంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో తనపై అసత్యారోపణలు చేశారన్నారు. బీసీ నుంచి తాను డబ్బులు తీసుకున్నట్లు చెప్పారని, దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. 2014 ఎన్నికల్లో మీ తరుపున తిరిగినప్పుడు మా వ్యక్తిత్వం కనపడలేదా అని ఆగ్రహం వ్యక్త చేశారు. నీకు మద్దతుగా ఉంటే మంచి... లేకపోతే చెడ్డవారిమా అని బీసీపై మండిపడ్డారు. ఓటమి భయంతో కల్లు తాగిన కోతిలా వ్యవహరిస్తున్న బీసీ ఇప్పటికైనా హుందాగా వ్యహరించాలని సూచించారు.